


1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 05 డిసెంబరు, 2024 | పేజీలు :6

ఇసుక అక్రమ రవాణ

# నోట్ల కట్టలకు అధికారం దాసోహం

- జగిత్యాల మండల పోలిస్, రెవెన్యూ శాఖకు దళారులకు మధ్య ఒప్పందం కుదిరినట్టు సమాచారం
- అనంతారం రోడ్డం వాగు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పాడేది ఎప్పుడు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల మండలంకు సమీపంలో ఉన్న అనంతారం గ్రామంలోని రోడ్డం వాగులో ఇసుక దందా జోరందుకుంది. జగిత్యాల మండలంలో ఇసుక అక్రమ రవాణాను పట్టించుకునే నాదులె లేరూ అంటు పలు గ్రామల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. జగిత్యాల మండలంలో ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోతోందనీ కొంతమంది ట్రాక్టర్ యజమానులకు లెక్కలేనంతగా కాసుల వర్షం కురిపిస్తుందని తెలిసింది. అక్రమ రవాణాతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్న జగిత్యాల మండల అధికారులలో మాత్రం మార్పు రావడం తెలిసింది.



**జగిత్యాల మండల పోలిస్, రెవెన్యూ శాఖ అండదండలతో ఇసుక రవాణా :**

జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలోని రోడ్డం వాగులో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే వారు లేకపోవడంతో ఇష్టారీతిగా వాగులోని ఇసుకను తవ్వుతూ రోజుకు లక్షల్లో దండుకుంటున్నారు. వర్షాకాలం పూర్తి కావడం ఇండ్ల, పలు రకాల వ్యాపారాల నిర్మాణాలు మొదలు పెట్టుకోవడంతో ఇసుక అక్రమార్కులు పెద్దఎత్తున ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు. పలుమార్లు పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం అందించగా చుట్టం చూపుగా వచ్చిమా, చూసామా, వెళ్ళమా అని తప్ప ఇసుక అక్రమ రవాణాను అపలేకపోతున్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న కూడా చూసి చూడనట్టుగా వెళ్లిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. పోలిసు అధికారులకుసమాచారం ఇవ్వగా కూలీలు, డ్రైవర్ పరిపోయారని ట్రాక్టర్ సీజ్ చేయరాదని డ్రైవర్ ఎవరు లేరని ట్రాక్టర్ ను అక్కడే వదిలి వచ్చామని కట్టుకథ చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగిత్యాల మండల రెవెన్యూ అధికారులకు వాగు పక్కన పొలంలో ఇసుక డంపు ఉందని సమాచారం ఇచ్చి వారం రోజులు గడుస్తున్నా పొంతన లేని సమాధానాలు చెప్పి తప్పించుకుంటున్నారు. ఇసుక డంపును సీజ్ చేయకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా నోట్ల కట్టాలకు జగిత్యాల మండల పోలీసు, రెవెన్యూ శాఖ అధికారం దాసోహం అయ్యిందనే ఆరోపణ పుష్కలంగా ఉండకపోలేదు. ఇసుక దందాను అరికట్టాల్సిన పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులె ఇసుక దందాకు చేసే దళారులకు మధ్య ఒప్పందం కుదిరినట్టు పలువురు మాట్లాడుకుంటున్నారు. కొన్ని నెలల నుంచి అనంతారం రోడ్డం వాగులో ఇసుక దందా ముదు



లోడింగ్ అరు అన్లోడింగులతో జబర్దస్త్ గా కొనసాగుతుందని స్థానికులు చెప్తున్నారు. ప్రకృతి సహజమైన భూగర్భజలాలు ఇసుక అక్రమ రవాణాతో అడుగట్టిపోతాయని పరిసర గ్రామాల రైతులు వాపోతున్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు నామమాత్రంగా దాడులు నిర్వహిస్తూన్నారే తప్ప ఇసుక అక్రమ రవాణాను అరికట్టలేకపోతున్నారు.

**అనంతారం రోడ్డం వాగు ఇసుక రవాణాకు అడ్డుకట్ట పాడేది ఎప్పుడు :**

జగిత్యాల మండల పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు అనంతారం పరిసర గ్రామాల ట్రాక్టర్ యజమానులందరితో సమావేశం నిర్వహించి అనంతారం గ్రామ రొడ్డం వాగులోని ఇసుకను అక్రమంగా రవాణా చేయకూడదని చేసినట్టు తెలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించే విధంగా జగిత్యాల జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, జిల్లా పోలీసు, మైనింగ్ ఉన్నతదికారులు చొరవ తీసుకొని జగిత్యాల మండల పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు రో వాగులోని ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసి ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ప్రకృతి సహజమైన భూగర్భజలాలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.



## హెడ్ ఓవర్ మెన్ కుటుంబంలో ఒకరికి జాబ్

### అంగీకరించిన యాజమాన్యం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఆర్జీ టూ ఏరియా లోని జిడికె సెవెన్ ఎల్.ఇ.పి లో మంగళవారం జరిగిన బంకర్ ప్రమాదం లో మృతి చెందిన హెడ్ ఓవర్ మెన్ సత్యనారాయణ యాక్టింగ్ మేనేజర్ గా విధులు (అధికారిగా) నిర్వహించినందున యాజమాన్యం అతని కుటుంబ లో ఒకరికి సుటబుల్ జాబ్ ఇవ్వనని పేర్కొన్నందున ఇట్టి విషయం లో ఏఐటియుసి యాజమాన్యం వైఖరిని వ్యతిరేకించడం జరిగింది. సత్యనారాయణ పార్థీవ దేహాన్ని పోస్ట్ మార్టం చేయనియ్యమని, బుధవారం సింగరేణి వ్యాప్తంగా మైనింగ్ స్టాఫ్ కు నిరసన తెలపాలని ఏఐటియుసి పిలుపు నిస్తుందని హాస్పిటల్ లో చర్చల్లో ఉన్న అధికారుల తో ఏఐటియుసి నాయకులు అనడంతో, అధికారులు వెంటనే ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం తో పాటు సి అండ్ డి తో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మరియు స్థానిక ఎమ్మెల్యే గార్లు మాట్లాడడం తో యాజమాన్యం సత్యనారాయణ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రత్యేక కేసుగా పరిగణించి సుటబుల్ జాబ్ ఇవ్వడానికి అంగీకరించిందని ఏఐటియుసి నాయకులు తెలిపారు. మొదటి సారిగా ఇలాంటి కేసులో హెడ్ ఓవర్ మెన్ కుటుంబ లో ఒకరికి సుటబుల్ జాబ్ సాధించడం కార్మిక విజయమని ఎందుకంటే అతను యాక్టింగ్ మేనేజర్ గా విధులు నిర్వహించినందున చర్చల్లో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఇంకా ఈ చర్చల్లో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శులు ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, బ్రాంచి సహాయ కార్యదర్శి బి.శ్యాంసన్ లతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు.

## రైతులు సమికృత వ్యవసాయాన్ని అవలంబించాలి..

### వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండ
### పేదరిక నిర్మూలనే ఐకెపి లక్ష్యం : ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/ముధోల్ :** రైతులు సమీకృత వ్యవసాయాన్ని అవలంబించుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు.బుధవారం మండలంలోని తరోడా గ్రామంలో మండల సమాఖ్య ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.సమీకృత వ్యవసాయ క్షేత్రాల ద్వారా వ్యవసాయ కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయదారులకు చేయుతనిస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపీ ద్వారా వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులిస్తున్నాయని వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసు ఉంటుందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందాలని కోరారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నవంబర్ మాసం వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో నిర్మల్ జిల్లాకు 450 కోట్ల రూపాయల మంజూరు కి ఇవ్వగా ప్రస్తుతం 400 కోట్ల రూపాయలతో జిల్లాలో వివిధ అభివృద్ధి పథకాలు చేపడుతున్నామని ఆమె తెలిపారు.ఇదిలా ఉండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుండి నవంబర మాసంలో అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్,తహసీల్దార్ శ్రీకాంత్,ఏపీఓ శిరీష,బీజేపీ మండల నాయకులు నర్సాగౌడ్,ధర్మపురి సుదర్శన్ ,పిఏసిఎస్ డైరెక్టర్ సాయిరాం,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరలు పాల్గొన్నారు.

# నాస్ కేంద్రాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన 81 పాఠశాలల్లో మూడవ, ఆరవ, తొమ్మిదవ తరగతులకు సంబంధించి 97 సెక్షన్లకు జాతీయ సాధన సర్వే జిల్లా వ్యాప్తంగా 133 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లతో 81 మంది పరిశీలకులతో పరీక్ష నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా మూడవ తరగతికి 846 మంది, ఆరో తరగతికి 877మంది 9 వ తరగతికి 1056 మంది విద్యార్థులు జాతీయ సాధన సర్వే పరీక్షకు హాజరయ్యారు. కాగజ్ నగర్ మండలంలోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్, సెంట్ క్లారెట్ హైస్కూల్, గవర్నమెంట్ హైస్కూల్ ఓల్డ్ కాగజ్ నగర్ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య సందర్శించి విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించడం జరిగింది. సెంట్ క్లారెట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర అధికారులతో సమీక్ష చేసి పరీక్ష నిర్వహించినటువంటి మెటీరియల్ ను భద్రంగా ఢిల్లీ రిసీవింగ్ సెంటర్ కు పంపించాలని సిబిఎస్ఇ జిల్లా స్థాయి కోఆర్డినేటర్ కు సూచించడం జరిగింది. మండల ప్రాథమిక పాఠశాల సర్ సిలక్, డివిజనల్ సైన్స్ సెంటర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించడం జరిగింది. వీరితో పాటు జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్ మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్, జిల్లా సైన్స్ అధికారి కటకము మధూకర్ కోఆర్డినేటర్ అబీదలి పాల్గొన్నారు.

## దాసాంజనేయస్వామి పూజలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల పట్టణంలోని 12 వ వార్డు ఉప్పరిపేట్ లో దాసాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం శాస్త్రోక్తంగా ఆలయ పూజారులు నిర్వహించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి స్వామిని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తాటిపర్తి దేవేందర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు , కౌన్సిలర్ నక్క జీవన్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రావు, రమణ రావు,జమాలకర్ రావు, వినయ్ రావు, గిరిధర్ ,రమేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు భగవంత రావు, భూమా రావు, విద్యాసాగర్ రావు, కిషన్ రావు,బొల్లి శేఖర్ నాయకులు ఉన్నారు.

## ప్రజా పాలనా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమము..




**ప్రజాపక్షం/మెట్‌పలి:** పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, ప్రజా పలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా 16 వార్డులో శ్రీ చెన్నకేశవ స్వామి నాథ ఆలయం వద్ద 100 సంవత్సరాల క్రిందట అతి పురాతనమైన కోనేరులోని నీటిని ఉన్న చెత్తచెదారాన్ని తీసివేశారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ర్యాలీ తీసి చావడి వద్ద మనోహరంగా ఏర్పడి పార్శిధ్ద్యం గురించి ప్రతిజ్ఞు చేశారు, ఈ సందర్భంగా కమీషనర్ మాటాడుతూ ప్రజా పాలన విజయోత్సవంతో ప్రతి వార్డులో పారిశుద్ధ్యం జరుగుతుందిని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డిఈ నాగేశ్వరరావు, ఇంచార్జ్ సానిటరి ఇన్స్పెక్టర రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర విష్ణు, సానిటరి జవాన్ ముజీబ్, నిజాం, అశోక్ , నరేష్, మెప్మా సోమిడి శివ, అధికారులు పారిశుధ్ధ్య సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## యువ వికాసం సదస్సుకు తరలిన మహిళా సంఘాలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువ వికాసం కార్యక్రమానికి జగిత్యాల రూరల్ , అర్బన్ మండలాల నుండి మహిళ సంఘాల సభ్యులుపెద్ద ఎత్తున బస్సుల్లో బయలు దేరారు. బుధవారం బస్సులకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ మాట్లాడుతూ ప్రజ పాలనప్రజా విజయోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు మహిళ సంఘాల సభ్యులు హాజరై ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవ్వడం సంతోషంగా ఉందన్నారు.,జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా శాఖల సమన్వయంతో ఈ సమావేశాలకు మహిళ సంఘాల సభ్యులు వెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిడి చరణ్ దాస్,ఎంపిడిఓ. రమాదేవి, డిపిఎం వెంకటేష్,మండల ఎపిఎం వి.గంగాధర్,సి.సి.లు గంగారాం, సాగర్,మరియా, శ్రీనివాస్,రవీందర్,సమాఖ్య అధ్యక్షురాలు గంగ భవని, పోలీసు సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, ఆర్.టి.జి. సిబ్బంది,ఆయా గ్రామాల వి.ఓ.ఏ.లు,వి.ఓ.సభ్యులు,మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## జగిత్యాలలో బైండోవర్ ఉల్లంఘచడంతో లక్ష జరిమానా విధింపు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలకు బైండోవర్ చేయగా అతను బైండోవర్ ను అతిక్రమిస్తూ మళ్ళీ గుడుంబా అమ్మడంతో అతనిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో అతనికి 1,00,000 (లక్ష రూపాయలు) జరిమానా విధించడంతో బుదవారం రోజున ఇదునూరి చందు లక్ష రూపాయలు చలానా కట్టి ఆ రసీదును జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ రావు కు అందించారు. ఈ సందర్భంగా జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేశ్వర్ రావు మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం, కలిగి ఉండటం, అమ్మడం, రవాణా చెయ్యడం మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి

**ప్రజాపక్షం/వాంకిడి:** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ (ఎన్‌జిఒ) నేషనల్ చైర్మన్ ఆయల్నేని శ్రీనివాస్ ఆదేశాలతో వాంకిడి మండల ఎన్‌హెచ్‌ఆర్‌సి ఎన్‌జిఒ ప్రెసిడెంట్ వడ్లూరి శ్రీకాంత్ బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న చౌదరి శైలజ వసతి గృహంలో కలుషిత ఆహారం తిని ఈ మధ్య చనిపోవడంతో వారి తల్లిదండ్రులను కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వారికి ఇల్లు, ఉద్యోగంతో పాటు 10 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పరిహారం రాలేదని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఎలాంటి చర్య తీసుకుంటుందో ఈ ప్రభుత్వం తెలపాలని, ఇప్పటికే రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు హీన, ధీన స్థితిలో సరియైన సదుపాయాలు లేకుండా వసతి గృహాల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని వసతి గృహాల్లో బాత్రూంలో పాముల భయం ఉంటే, కొన్ని వసతి గృహాల్లో కిటికీలు లేక చలికి విద్యార్థులు వణుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వసతి గృహాల పరిస్థితిపై మానవ హక్కుల కమీషన్‌కు తెలపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అగ్రికల్చర్ డెవలప్మెంట్ మండల అధ్యక్షుడు కడప దేవస, ధాబా గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం

**ప్రజాపక్షం/సిర్పూర్ టి:** వన్య ప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిర్పూర్ టి అటవీ శాఖ అధికారులు అన్నారు. బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలో వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులు పాఠశాల పిల్లలతో అటవి శాఖ కార్యాలయం నుండి సిర్పూర్ టి బస్ స్టాప్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీధర్ చారి, ప్రవీణ్ కుమార్, మోహన్ రావు, సెక్షన్ ఆఫీసర్లు తిరుపతి, నాయక సుభాన్, గౌరీ, వందన, మోతిలాల్, బీట్ ఆఫీసర్ హబీబా, లక్ష్మి , నరేష్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు షోహెబ్ హుస్సేన్, ఫారెస్ట్ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఆసిఫాబాద్

## పట్టభద్రులు ఓటుహక్కును వినియోగించుకోవాలి...



**ప్రజాపక్షం/బాన్సువాడ:** పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజారాం యాదవ్ బుధవారం బాన్సువాడ పట్టణంలోని గ్రంథాలయంలో ఆయన నిరుద్యోగులతో రాష్ట్రంలో ఏర్పడుతున్న సమస్యలను, తెలంగాణ ఉద్యమ నేపథ్యంపై నిరుద్యోగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు తప్పనిసరి ఓటుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటుతో తలరాతను మార్చవచ్చని కావున పట్టభద్రులు తప్పనిసరి ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేష్, ఎర్రవాటి సాయిబాబా, యాదవ్, ప్రశాంతి యాదవ్, శివ సూరి, చాకలి మహేశ్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌక్ వద్ద యువతకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు ఎవరైనా ఆన్ లైన్ ఆర్థిక మోసానికి గురైన బాధితులు ఆలస్యం చేయకుండా 1990 కి కాల్ చేసి వెంటనే సమాచారాన్ని అందించాలని, తద్వారా పోగొట్టుకొన్న సొమ్మును తిరిగి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అపరిచితులకు ఓటిపి నంబర్ ను షేర్ చేయరాదని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియా పోస్టు చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువత పాల్గొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

### కాగజ్ నగర్‌లో



సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కాగజ్ నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ అన్నారు. బుధవారం కాగజ్ నగర్ మండలంలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాయ్స్2 లో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు, మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని సైబర్ నేరాలపై సంబంధించి వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులతో సంభాషించి సైబర్ నేరాల,మోసానికి సంబంధించి వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అకాడమిక్‌పై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించేలా ప్రోత్సహించారు. అదేవిధంగా విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసే టవల్, బెడ్‌షీట్, కార్పెట్ పరుపు సామగ్రిని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ షగుఫ్తా, శగుస్తా, ఉపాధ్యాయులు అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

**ప్రజాపక్షం/తిర్యాని:** వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని గిన్నెధరి రేంజి ఇంచార్జి అటవీ శాఖ అధికారి సరోజ రాణి పేర్కొన్నారు. బుధవారం తిర్యాని మండలంలో ప్రపంచ వన్యప్రాణి పరిరక్షణ దినోత్సవాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తిర్యాని అటవి శాఖ కార్యాలయం నుండి కొమరం భీమ్ చౌరస్తా మీదుగా గిన్నెధరి అటవీశాఖ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిన్నెధరి ఇంచార్జి అటవీశాఖ అధికారి సరోజ రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అడవుల అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. తిర్యాని మండలంలో ఎలాంటి పులి భయంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ఇక్బాల్ మైమోదుద్దీన్, సెక్షన్ అధికారులు ఆత్రం రవీందర్, భీమ్లా నాయక్, ఉజ్వల్ ప్రసాద్, శ్రీనివాస్, భీంరావు, అటవి శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనుల పరిశీలన



**ప్రజాపక్షం /బెల్లంపల్లి :**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి కన్నాల హైవే సమీపంలోని పంచ ముఖి శివాంజనేయ విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనుల ఏర్పాట్ల ను13వ వార్డు కౌన్సిలర్ టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, ఎన్‌హెచ్‌ఎఐ ప్రాజెక్ట్ అధికారి సునీల్, ఇంజనీర్ మహేష్‌లు బుధవారం పరిశీలిం చారు. బెల్లంపల్లి ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ హైదరాబాదులోని ఎన్‌హెచ్‌ఎఐ ఆర్‌ఒకు వినతిపత్రం అందజేయగా ఆయన ఆదే శాల మేరకు సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ బెల్లం పల్లి ఎంఎల్‌ఎ వినోద్ పట్టణాభివృద్ధికి అన్నివిధాల నిధులు సమకూర్చుతూ నిరం తరం కృషి చేస్తున్నారని అన్నారు. సెంట్రల్ లైటింగ్ పనుల నిర్మాణం కోసం జాతీయ రహదారుల అధికారులు సర్వే పూర్తి చేశా రని త్వరలోనే నిర్మాణ పనులు మొదలవు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వన్యప్రాణులను కాపాడాలి

### జోడేఘాట్ ఎఫ్‌ఆర్‌ఒ జ్ఞానేశ్వర్

**ప్రజాపక్షం/ జైనూర్ :**ప్రతి ఒక్కరు వన్య ప్రాణులను కాపాడాలని జోడేఘాట్



ఇంచార్జ్ ఎఫ్‌ఆర్‌ఒ జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం జైనూర్ మండల కేంద్రంలో డిప్యూటి ఎఫ్‌ఆర్‌ఒ రాజేశ్వర్ తో కలిసి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో పాఠ శాల నుంచి కొమురంభీం చౌక్ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వన్యప్రాణుల పరిర క్షణ దినోత్సవాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరు అడవుల అభివృద్ధిలో సహాయ సహ కారాలు అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎఫ్‌ఎస్‌ఒలు అనూష, సాకారం, భగవంత్, రాందాస్, అటవిశాఖ అధికా రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించేందుకు సిఎం కప్ పోటీలు..

**ప్రజాపక్షం/మామడ:**గ్రామీణ క్రీడాలను ప్రోత్సహించడనికే సీఎం కప్ పోటీలు నిర్వ హించనున్నట్లు ఎంపిడివో సుశీల్ రెడ్డి అన్నారు.బుధవారం మామడ మండల పరి షత్ కార్యాలయంలో పంచాయతీ కార్యద ర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కప్ పోటీలను మండల స్థాయి లో విజయ వంతం చేయడానికి ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు.

## యువ వికాసం సదస్సులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** పెద్దపల్లి లో బుధవారం రోజున జరిగే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యువ వికాసం కార్యక్రమానికి జగిత్యాల రూరల్ మరియు అర్బన్ మండలాల నుండి మహిళ సంఘాల సభ్యులు బయలు దేరుతున్న బస్సులకు జగిత్యాల జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ అధికారి రఘువరణ్ జెండా ఊపి ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ మాట్లా డుతూ ప్రజ పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు మహిళ సంఘాల ప్రతి ఒక్కరు హాజరై ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవ్వడం సంతో షంగా ఉందని అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో ఆయా శాఖల సమన్వయంతో ఇట్టి సమావేశాలకు మహిళ సంఘాల సభ్యులు వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి చరణ్ దాస్, యం.పి.డి.ఓ. రమాదేవి, డి.పి.యం వెంకటేష్, మండల ఎపియం వి.గంగాధర్, సి.సి.లు గంగారాం, సాగర్, మరియా, శ్రీనివాస్, రవీందర్, సమాఖ్య అధ్యక్షురాలు గంగా భవాని, పోలీసు సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, ఆర్.టి.జి.సిబ్బంది, ఆయా గ్రామాల వి.ఓ.ఏ.లు, వి.ఓ. సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, ఉన్నారు.



**యువ వికాస విజయోత్సవ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు:**

**ముత్తారం :**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహి ంచిన యువ వికాస విజయోత్సవ బహిరంగ సభకు కా ంగ్ర గెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ము త్తా రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తో పాటు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడితో పాటు సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుండి భారీ సం ఖ్యలో పెద్దపల్లిలో బుధవారం జరిగిన యువ వికాస విజ యోత్సవం కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## ప్రజాస్వామ్య పాలనంటే సంఘాల నాయకులను అరెస్టులు చేయడమా?

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**ప్రజా స్వామిక పరిపాలన అంటే ప్రజా సంఘాల నాయకులను అరెస్టులు చేయడ మేనా? అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ ప్రశ్నించారు. పెద్దపెల్లి జిల్లాలో యువ వికాసం కార్యక్ర మంలో పాల్గొంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ నేప ధ్యంలో కెవిపిఎస్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశో క్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా మరికొంత మంది నాయకు లను ముందస్తు అరెస్టు చేయడాన్ని సురేష్ ఖండించారు. గత బిఆర్ఎస్ పరిపాలనలో కొనసాగిన ముందస్తు అరెస్టు లను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కొనసాగించడం హేయమైన చర్య అని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో ప్రజాస్వామిక పరిపాలన అందిస్తామని చెప్పి పోలీసులతో ముందస్తు అరెస్టులు చేపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అంబేద్కర్ ప్రభుత్వం అభయహస్తం పథకం కింద ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందజేస్తానని, ప్రతి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో అమలు చేస్తానని చెప్పిన హామీ నేటి వరకు అమలు కాలేదన్నారు. ఇంది రమ్మ పక్కా ఇళ్ల పథకం ద్వారా ప్రతి ఇల్లు లేని పేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు అందజేస్తానని హామీలు నెరవేరడం లేద న్నారు. దళితుల నుంచి అసైన్డ్ భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్నవి అసైన్లకేనని, అన్ని హక్కులతో పునరుద్దరణ చేస్తానని చెప్పిన మాటలపై కార్యచరణ లేద న్నారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు నోటిఫికేషన్ల జాడలేద న్నారు. రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో నూతన భవనాలు ప్రతి మండలానికి ఒక గురుకుల విద్యాలయం వంటి హామీలు సంవత్సర కాలంగా అమలుకు నోచుకోవడం లేదని, వీటిపై ప్రభుత్వం తక్షణమే కార్యచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పెద్దపల్లి రూరల్:**పెద్దపల్లి జిల్లాలో యువ వికాసం కార్యక్ర మంలో పాల్గొంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ముందు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ తో పాటు మరికొంతమంది నాయకులను ముందస్తు అరెస్టు చేయ డాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రావణ్ ఒక ప్రకటనలో ఖండిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక పరిపాలన అందిస్తానని చెప్పి పోలీసులతో ముందస్తు అరెస్టు లు చేపిస్తున్నారని అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్ లో నూతన భవ నాలు ప్రతి మండలంకు ఒక గురుకుల విద్యాలయం వంటి హామీలు సంవత్సర కాలంగా అమలుకు నోచుకో వడం లేదని వీటిపై ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ చేప ట్టాలని డిమాండ్ చేశారు అరెస్టు చేసిన నాయకులను తక్ష ణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్, బిజెపి, న్యూడెమోక్రసీ నాయకుల అరెస్టు

**ప్రజాపక్షం/రామగుండం:**పెద్దపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన, గోదావరిఖనిలో భారాస తలపెట్టిన కాంగ్రెస్ ప్రజా వంచన నిరసన దీక్షను దృష్టిలో పెట్టుకొని ముందుజాగ్రత్తగా గోదావరిఖని, రామగుండం, అంతర్గాం పోలీసులు భారాస, భాజపా,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులను బుధవారం అరెస్టు చేశారు. గోదావరిఖ నిలో భారాస జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, భారాస రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, 1వ డివిజన్ కార్పొరేటర్ ముదం శ్రీనివాస్, భారాస నాయకులు బండారి ప్రవీణ్‌కుమార్, ధర్ని రాజేష్, మెరుగు పోచం, అర్శనపల్లి శ్రీనివాస్, సందెల మల్లయ్య, కొల్లూరి సతీష్, నిమ్మరాజుల రవి, భాజపా నాయకులు బోడకుంట సుభాష్, బానాల స్వామి, న్యూడెమోక్రసీ రామగుండం పట్టణ నాయకుడు సమ్మెట తిరుపతిలను అరెస్టు చేశారు.

## ఆర్థిక భరోసా సాయం



**ప్రజాపక్షం/గంగాధర :**తెలంగాణ గామ ఫౌండేషన్ సిఈవో దుర్గా ప్రసాద్ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ చేసు కున్న కుటుంబాలకు ఆర్థిక భరోసాలో భాగంగా బుధ వారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్టు డైరెక్టర్ జోగు (నర్సయ్య) పొలు, ప్రధాన కార్య దర్శి పొత్తూరి సురేష్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. నారాయణపూర్, మల్లాపూర్, మంగపేట గ్రామాలలో 30 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.వెయ్యి చొప్పున రూ.30 వేలు అందించారు. కార్య క్రమంలో ఉపాధ్యక్షులు, అఖిల్, అనిల్, గంగాధర్, చిరంజీవి వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి విరాళం.....



**ప్రజాపక్షం/మెట్ పల్లి :** మెట్ పల్లి మండలంలో బండలింగాపూర్ గ్రామంలో పాఠశాల అభివృద్ధి కమిటి అధ్యక్షుడు ఇట్టేడి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పాఠశాల అభివృద్ధి కోరకు దాతల దగ్గర నుండి విరాళాలు సేకరించి బుధవారం జడ్పిహెచ్ఎస్ ప్రైమరీ పాఠశా లలో,ఎస్సీకాలని పాఠశాలలో 251 విద్యార్థులకు ఘూస్,టై బెల్ ట్, వాలీబాల్ పోల్స్, నెట్, బాల్స్, వస్తువులను పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ చైర్మన్ ఏనుగు రామనుజన్ రెడ్డి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డిప్యూటి రేంజ్ ఆఫీసర్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు జంగిటి రాజేందర్, గంగాస్వామి, భూమారెడ్డి, గట్టయ్య, నరేందర్, శివ, పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు జితేం దర్, పిటి కార్తీక్, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ప్రపంచ నేలల ఆరోగ్య దినోత్సవం

**ప్రజాపక్షం/మందమర్రి :**డిసెంబర్ 5వ తేదీని ప్రతి సంవత్సరము ప్రపంచ నేలల ఆరోగ్య దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుం దని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమందమర్రి మండ లంలోని రైతులందరికీ భూ పరిరక్షణపై అవగాహన కల్పించడం జరుగుతుందని, రైతులు పురుగుల మందులు, ఎరువులు మోతా దుకు మించి వినియోగించరాదని అన్నారు. మందుల వినియో గంతో భూమిలో సారం లోపించి పంటల దిగుబడి తగ్గుతుందని వివ రించారు. భూసారం తగ్గకుండా తీసుకునే జాగ్రత్తల గురించి రైతు లకు అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని సండ్రోని పల్లి రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్ర మంలో మండలములోని రైతులందరూ పాల్గొని పంటల, భూ రక్ష ణపై అవగాహన పొందాలని కోరారు.

## ముందస్తుగా బిఆర్ఎస్, బిజెపి నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ప్రజాపక్షం /రామగిరి :** పెద్దపల్లి జిల్లాలో జరిగే యువ వికాస్ నిరు ద్యోగ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బుధవారం రామగిరి మండల బిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకులను ముందస్తు గా రామగిరి పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం హేమమైన చర్య అని అలాగే సర్పంచుల పెండింగ్ బిల్లులను ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడానికి వెళు తున్న క్రమంలో అరెస్టులు చేయడం అవివేకానికి నిదర్శమని అరెస్టు లతో బెదిరింపులకు పాల్పడుతున్న ప్రభుత్వం రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాటం చెప్తారని వారన్నారు.నాయకులు రైతు సమితి మండల అధ్యక్షుడు మేదర బోయిన కుమార్ యాదవ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్ పటేల్, పాశం ఓదెలు, బడికేల శ్రీనివాస్, మైదం కుమార్, మేడగొని రాజన్న, కొండవేన సుధాకర్, గద్దల శంకర్, తొట్లరాజు, సాకేత్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు బస్ పాసుల పంపిణీ..



**ప్రజాపక్షం/లక్ష్మణచందా:**డిపో మేనెజర్ ప్రతిమారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పొట్టపెల్లి కే గ్రామంలో అర్హులైన 15 మంది దివ్యాంగులకు ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన బస్ పాసులను అందజేయడం జరిగింది.ఈ బస్సు పాసులను పల్లె వెలుగు,ఎక్స్‌ప్రెస్ బస్సులలో వినియోగించుకోవచ్చని వీటిని సరి యైన విధంగా సద్వినియోగం చేసుకోగలరని బస్ పాస్ ల ఇంచార్జి టీవీ రమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి,మారుతీ రెడ్డి,గ్రామస్తులు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంను కలిసిన ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా కలిశారు. పెద్దపల్లిలో జరిగిన యువ వికాసం బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి స్వాగతించారు.

# దాడిలో ఓ వ్యక్తికి గాయాలు

ప్రజాపక్షం/శంకరపట్నం:శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన అంతడుపుల గణేష్ (45) అనే వ్యక్తిపై బుధవారం దాడి జరిగిన సంఘటన వెలుగు చూసింది. గణేష్ అనే వ్యక్తి ఇంటి సమీపంలో మరో కుటుంబంతో గొడవ పడుతుండగా ఆ కుటుంబంలోని ఒక వ్యక్తి గణేష్‌పై దాడికి పాల్పడడంతో రక్తస్రావమయ్యింది. వెంటనే స్థానికులు 108 వాహనంలో హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్రస్థాయి ఇన్స్‌పైర్‌కు ఎంపికైన విద్యార్థిని

ప్రజాపక్షం/శంకరపట్నం:మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్ విద్యార్థిని తాళ్ల జయశ్రీ రాష్ట్రస్థాయి ఇన్స్పైర్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగిన 52వ రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన జయశ్రీకి ప్రశంస పత్రం అందజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన పదో తరగతి విద్యార్థిని తాళ్ల జయశ్రీని ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయులు అభినందించారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ప్రజాపక్షం/ఇల్లందకుంట:ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందడాన్ని నిరసిస్తూ బిజెవైఎం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో సిఎం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బిజెవైఎం నాయకుడు మట్ట పవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకిచ్చిన రూ.5 లక్షల విద్య భరోసా, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి యేడాది గడుస్తున్నా యువకులను మోసం చేశాడని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. గుత్తికొండ రాంబాబు, మురహరి గోపాల్, చల్ల జగన్‌రెడ్డి, తదితరులున్నారు.

# ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




కలెక్టరేట్ ఎదుట వర్కర్ల ధర్నా

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:తమన్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ ఆశా వర్కర్లు యూనియన్ ( సిఐటియు )ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు, ఫిబ్రవరి 9న, జులై 30న ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు, 2023 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు చేసిన నిరవధిక సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు, మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని, పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెపల్లి శ్రీలత, జిల్లా అధ్యక్షురాలు రంగమ్మనేని శారద, ఉపాధ్యక్షురాలు రాజమణి, పద్మ, సత్యలక్ష్మి, రజిత, లక్ష్మి, కార్యదర్శులు భాగ్యలక్ష్మి, లత, ప్రియాంక, శంకరమ్మ, శ్యామల, సదా, పద్మ తదితరులున్నారు.

# విద్యార్థుల విహారయాత్రపై రాజకీయం చేయడం అజ్ఞానం

బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:ఇటీవల కొంతమంది నరేందర్‌రెడ్డికి వస్తున్న పట్టభద్రుల ఆదరణను చూసి ఓర్వలేక అసత్య ఆరోపణ చేస్తున్నారని బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు అన్నారు. పనికిమాలిన ఆరోపణలను పట్టభద్ర ఓటర్లతో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు , ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి సంబంధించిన విహారయాత్రపై రాజకీయం చేయడం కొంతమంది అవివేకానికి నిదర్శనమన్నారు. ఇటీవల నరేందర్‌రెడ్డి నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతం కావడం చూసి కొంతమంది జీర్ణించుకోలేక ఆయనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గడిచిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న ఆంధ్ర ప్రాంత విద్యాసంస్థలపై ఏ ఒక్కరోజు ప్రశ్నించని కొంతమంది ఆంధ్రా విద్యాసంస్థల తొత్తులు ఈ రోజు ఉత్తర తెలంగాణలో అనేక మంది విద్యార్థుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ విద్యాసంస్థలపై ఆరోపణ చేయడం హాస్యాస్పదమన్నారు. కరీంనగర్ జిల్లాలో గడిచిన నెల రోజులుగా విద్యార్థులను విహారయాత్రలకు అనేక విద్యాసంస్థలు తీసుకెళ్తున్నాయని, విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి విహార యాత్రలు విద్యార్థి జీవితంలో భాగమని, పాఠ్యాంశంలో భాగమని గుర్తించలేని కొంతమంది అజ్ఞానులు ఆరోపణలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నరేందర్‌రెడ్డి గెలుపు ఆపలేరన్నారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ గౌడ్, రాకేష్ పాల్గొన్నారు.

# పరిశోధనలు భావితరాలకు ఉపయోగపడాలి

చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ

వైస్ చాన్స్‌లర్ క్రిష్టఫర్

బాలసాని శ్రీనితకు డాక్టరేట్ ప్రదానం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:పరిశోధనలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు భావితరాలకు, సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలని చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ క్రిష్టఫర్ అన్నారు. హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో గల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో కరీంనగర్ జిల్లాకు చెందిన బాలసాని శ్రీనిత గణిత శాస్త్ర విభాగంలో కంప్యూటేషనల్ ట్రీట్‌మెంట్ అండ్ డైనమిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ఇన్ మైక్రో పోలార్ ఫ్లూయిడ్ ఫ్లో'' అనే అంశంపై ఆచార్య ఎం.సుందరమ్, ఎండి షంషుద్దీన్ పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించగా ఆమెకు డాక్టరేట్ వరించింది. యూనివర్సిటీలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ క్రిష్టఫర్ అధ్యాపకులతో కలిసి బాలసాని శ్రీనితకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిని సాత్విక్ రెడ్డి, సుందర్రామ్, షంషుద్దీన్, స్పందన, అధ్యాపకులు పాల్గొన్నారు.

# యువ వికాస్ నిరుద్యోగసభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లిలో నిర్వహించబోయే యువ వికాస్ నిరుద్యోగ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులు గా సభకు విచ్చేయుచున్నా సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో యువ వికాస్ నిరుద్యోగ విజయోత్సవ సభ కు బుధవారం రామగిరి మండలం లోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు,రైతులు అధిక సంఖ్యలో సభకు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మాజీ జెడ్పిటిసిలు గంట వెంకటరమణ రెడ్డి, మైదం భారతి వరప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుతోట చంద్రయ్య, మాజీ ఎంపీపీలు ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నీరటి తులసి రామ్ గౌడ్, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య నాగరాజ్, కోట రవీందర్ రెడ్డి, ముస్కుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కందె పోశం, మండల బిసి సెల్ అధ్యక్షులు బండారి సదానందం, ఎల్లంకి రామారావు, రామిండ్ల మనోహర్, కొప్పుల గణపతి, కాటం సత్యం, తోగరి చంద్రయ్య, అడ్డూరి ప్రవీణ్ ,మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ , సిద్దం మురళీకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు గిరవేన ప్రవీణ్ యాదవ్, రొడ్డ నరేందర్ లు తదితరులు ఉన్నారు.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాపక్షం/కొత్తపల్లి:కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు హాజరై మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నజియా బాబా, మండల విద్యాధికారి అబ్దుల్ అజీం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీలత, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవేద, ఐఈఆర్పీలు నీరజ, దీప్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ

ప్రజాపక్షం/జమ్మికుంట:జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు మాలధారణ గావించారు. ఆలయ అర్చకులు గొడవర్తి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో సుమారు 70 మంది భక్తులు అయ్యప్ప మాలను వేసుకుని దీక్షను స్వీకరించారు. ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి వారికి మాలలు వేశారు. ఇప్పటికే ఆలయ పరిధిలో సుమారు 400 మంది మాల ధారణ చేసినట్లు తెలిపారు. ఆలయంలో నిత్యలక్ష్మి గణపతి హోమంతో పాటు మాలదారులకు బిక్ష కార్యక్రమం కొనసాగుతున్నదని శ్రీనివాస శర్మ తెలిపారు.

# అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి సభ

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు

ప్రజాపక్షం/జమ్మికుంట:కాంగ్రెస్ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం కోసం గురువారం సాయంత్రం 4 గంటలకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి రానున్నారని తెలిపారు. కావున బిజెపి నాయకులు ,కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

# కౌన్సిలర్ పొన్నగంటి మల్లయ్య కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/జమ్మికుంట:జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ పొన్నగంటి మల్లయ్య సోదరుడు పొన్నగంటి బుచ్చయ్య పటేల్ (63) బుధవారం ఉదయం అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడిచారు. బుచ్చయ్య మృతదేహానికి హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని పొన్నగంటి మల్లయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రణవ్ వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# కార్తీక వనభోజనాలు మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తాయి

ప్రవీణ్ కుమార్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :ఆర్టీసి నిర్మల్ డిపోలో కార్తీక వన భోజనం 2వ రోజు ముఖ్య అతిథి గా వచ్చిన ఆదిలాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎమ్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోజంత కష్టపడి ఎన్నో ఒత్తిళ్లకు గురై ప్రయాణికుల మనసులు గెలుచుకొని నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అందరితో కలిసి ఆనందంగా వనభోజనాలు చేయడం ఎంతో ఆనందంగా ఆహ్లాదకరంగా ఉంటుందని ఆయన కొనియాడారు.ఉద్యోగులచే రెండవ రోజు కూడా ఆటలు ఆడించడం జరిగింది.కార్యక్రమంలో నిర్మల్ డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి,అసిస్టెంట్‌మేనేజర్లు,ఆర్టీసిఉద్యోగులు వారి సతీమణులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## - కలెక్టరేట్ ముందు నిరసన



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** వైద్య శాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు గత రెండేళ్ల క్రితం లెప్రసి,పల్స్ పోలియో ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ,వాటిని చెల్లించిన పిదపనే కొత్త సర్వేలను చేయించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశాలు పెద్ద ఎత్తున చేరుకుని జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు.కలెక్టరేట్ లోకి వెళ్లి సంబంధిత అధికారి కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇద్దామన్నఆశాలను లోనికి వెళ్ళనియకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు.ప్రభుత్వం మా సమస్యలను తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆశాలు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ ఆశాల సర్వే డబ్బుల విషయంలో మా నాయకులు కమిషనర్ కార్యాలయం అధికారులు డబ్బులు విడుదల చేశామని చెబుతు ప్రొసీడింగ్ ఆర్డర్ చుపెట్టారని జిల్లా అధికారులను అడిగితే మాకు రాలేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆరోపించారు.ప్రోసిండింగ్ ఆర్డర్ ఉంటే డబ్బులు రాలేదని జిల్లా అధికారులు సమాధానం చెబుతున్నారనిప్రభుత్వ అధికారులు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని సులోచన మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా మళ్ళీ డిసెంబర్ 2 నుండి మళ్ళీ లెప్రసి సర్వేలు చేయమనడం సమంజసం కాదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించి పిదపనే కొత్త సర్వేలు చేస్తారని, ప్రభుత్వం ఈ విషయంలో ఆశాలకు న్యాయం చేయాలని ఇందూరి సులోచన కోరారు.అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కి ఆశాలు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మమత, సుజాత, లావణ్య,పద్మ, స్వప్న, రజిత, స్వప్న,విజయ, జమున, రూప, యశోద, లక్ష్మి , అనూష,జ్యోతి, సుశీల, భాగ్య,భాగ్యలక్ష్మి , సుగుణ పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయని కాంగ్రెస్..

## విజయోత్సవాలు జరపడం విడ్డూరం..

## మాయమాటలతో ప్రజల్ని మోసం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే..

## బిజెపి ఛార్జ్ షీట్ ప్రోగ్రాం నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు..



**ప్రజాపక్షం/ముధోల్** :ఎన్నికల్లో హామీలిచ్చి ఏడాది పూర్తయిన హామీలే నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ విజ.యోత్సవాలు జరపడం విడ్డూరంగా ఉందని బిజెపి చార్జిషీల్ ప్రోగ్రాం నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు,బీజేపీ మండల నాయకులు నర్సాగౌడ్ ఎద్దేవచేశారు.అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుందని నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయావరణలో బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చార్జిషీట్ ను విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు.ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లో 2 లక్షల రుణమాఫీ కేవలం 48 శాతం మాత్రమే పూర్తి చేశారని పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.4000 రూపాయలు పెన్షన్,మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రెండు వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.అబద్దాల కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు.పది సంవత్సరాల పాలనలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాయ మాటలతో కాలం వెళ్ల దీసి అభివృద్ధి చేయకపోతేనే ప్రజలు ఓడగొట్టారని ,ఓడాక కాంగ్రెస్ లో చేరి రోజుకో ప్రొసీడింగ్ లు ఇస్తూ మళ్లీ ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు.ముధోల్ లో ఆసుపత్రి భవన నిర్మాణం,మార్కెట్ యార్డ్ ఏర్పాటు,ఏమైందని ప్రశ్నించారు.పది సంవత్సరాల్లో నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో సమస్యలు పరిష్కారం కాలేదని,ప్రస్తుతం ఉపాధి హామీ నిధులు ప్రొసీడింగ్ లు చూయిస్తూ గొప్పటు చెప్పుకోవడం సరికాదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులు సిసి రోడ్ల కోసం నియోజకవర్గానికి 20 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.ఆ నిధులను తమ నిధులు అంటూ చెప్పుకుంటున్నారన్నారు.ఎమ్మెల్యే రామారావు పటేల్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు.రేపు బైంసాలో జరగబోయే బిజెపి భారీ జనసభలో పెద్ద మొత్తంలో నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ సాయిరాం,మాజీసర్పంచ్లునిమ్మ పోతన్న, దత్తాత్రి, రామ్చందర్ బాలే రావ్,సత్యం,నాయకులు శ్రీనివాస్ ,రవి,అంబర్ సింగ్,,ముత్యం,బాబు మల్లేష్,శ్యాంరావు తో పాటు పలువురు నాయకులుపాల్గొన్నారు.

# 'ఎల్లంపల్లి' ఎత్తిపోతలకై విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/అంతర్గాం:**పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని బ్రహ్మణపల్లి సమీపాన నిర్మించిన రామగుండంఎల్లంపల్లి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి 27ఎల్ పంపుహౌస్ కోసం కొత్తగా 33/11 కెవీ విద్యుత్తు ఉప కేంద్రాన్ని 9 రోజుల్లో యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేశారు. బుధవారం ఈ విద్యుత్తు ఉప కేంద్రాన్ని చీఫ్ ఇంజినీర్(ప్రాజెక్ట్స్) రాజు చౌహన్ ప్రారంభింఛారు. కేవలం 9 రోజుల్లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని, ఇందు కోసం కృషి చేసిన అధికారులు, సిబ్బందిని సీఈ అభినందించారు. మంథని డీఈ ప్రభాకర్, డీఈ(ప్రొటెక్షన్) బాలయ్య, డీఈ(కన్స్ట్రక్షన్స్) రాంచందర్ రావు, రామగుండం ఏడీఈ రమేష్, ఏడీఈ(టీఆర్ఈ) శ్రీనివాస్, ఏడీఈ(సివిల్) అనూప్, అంతర్గాం ఏఈ శంకర్, ఏఈ(టీఆర్ఈ) రాయమల్లు, ఏఈ(కన్స్ట్రక్షన్స్) శ్రీనివాస్, గుత్తేదారు రాధయ్య, విద్యుత్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యువ వికాసంతో నిరుద్యోగ యువతకు ఉపాధి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**ప్రజాపక్షం/ నస్పూర్** :ప్రభుత్వం యువ వికాసం పథకం ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సభకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఇడి దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఫోటో రవీందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు లతో కలిసి జిల్లాలో గ్రూప్4 లో అర్హత పొందిన అభ్యర్థులతో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి బస్సులలో బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం యువ వికాసం పథకంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా చేపట్టిన గ్రూప్4 ద్వారా జిల్లాలో 316 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. అర్హత పొందిన అభ్యర్థులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న సభలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లా నుండి 7 బస్సులు ఏర్పాటు చేసి అభ్యర్థులతో హాజరవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రూప్4 అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ముందు నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం / బాన్సువాడ** :బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్టలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురుకుల బాటలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు వసతి గృహాన్ని సందర్శించేందుకు అనుమతి లేదని పాఠశాల నిర్వాహకులు తెలపడంతో గేటుముందు రాష్ట్ర నాయకులు రాజారాం యాదవ్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ షేక్ జుబేర్, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రాజారాం యాదవ్ మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన భోజనం అందించడం లేదని రాష్ట్రశాఖ పిలుపు మేరకు గురుకుల బాటలో భాగంగా పాఠశాలలను సందర్శిస్తే తప్పేముందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో బిఆర్ఎస్ నాయకులను అనుమతిస్తే తమ బండారం బయటపడుతుందని ప్రభుత్వం భయపడుతుందన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సిఐ అశోక్ నిరసన తెలియజేస్తున్న నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో హరీష్ సబ్బాని, నాయకులు మోచి గణేష్, శ్రీకాంత్ యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబులన్స్ డ్రైవర్‌కు జైలు శిక్ష

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్** :డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో తాగి అంబులెన్స్ నడిపిన అంబులెన్స్ డ్రైవర్ మహ్మద్ ఇసాక్ యూసుఫ్‌కు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అహ్మద్ మొయిద్దీన్, అంబులెన్స్ డ్రైవర్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. వివరాల్లోకి వెళితే ఈనెల 2న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సబ్‌ఇన్‌స్పెక్టర్ సంజీవ్, సిబ్బంది నిఖిల్‌సాయి చౌరస్తా ముందు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అంబులెన్స్ డ్రైవర్ మహ్మద్ ఇసాక్ తండ్రి యూసుఫ్ తాగిన మత్తులో డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినాడు. వెంటనే బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేయగా అతను తాగినట్లు నిర్ధారణ కాగా వెంటనే ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది అతనిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అట్టి అంబులెన్స్‌ని సీజ్ చేశామని తెలిపారు. అట్టి డ్రైవర్‌ను బుధవారం సెకండ్‌క్లాస్ మెజిస్ట్రే ముందు హాజరుపర్చగా మెజిస్ట్రేట్ అహ్మద్ మొయిద్దీన్ అంబులెన్స్ డ్రైవర్‌కు మూడు రో జుల జైలుశిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 14మంది తాగి వాహనాలు నడిపిన వారికి 38 వేల జరిమానాల విధించామన్నా రు.

# మహిళలు వ్యాపారాల్లో రాణించాలి..



**ప్రజాపక్షం/కుంటాల** :మహిళలు పురుషులతో సమానంగా ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకొని వ్యాపారాల్లో రాణించాలని డి.ఆర్.డి.ఓ విజ.యలక్ష్మి అన్నారు.బుధవారం మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రజాపలన ప్రజా ఉత్సవాల్లో భాగంగా ఇందిరా శక్తి క్యాంటీన్ ని ఆమె ప్రారంభించారు.బ్యాంకు లింకేజ్ మహిళా సమైక్య ద్వారా రుణం తీసుకొని గ్రామంలో ఇందిరా శక్తి క్యాంటీన్ ని ఏర్పాటుచేసిన లింగాల సరిత ను ఆమె అభినందించారు.మహిళలు పొదుపును అలవర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలనిసూచించారు.డి.పి.ఎం సాయి ప్రసాద్,ఏపిఎం అశో క్, సిసి పెంటన్న ,మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి ,మ హిళా సంఘాల సభ్యులు,ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటిడిఎపిఓ ఆకస్మిక తనిఖీ..

**ప్రజాపక్షం/నేరడిగొండ** :నేరడిగొండ మండలంలోని లక్కంపూర్ ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సదుపాయాలు పరిశీలించారు.అనంతరం హాస్టల్లో ఉన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు.స్టోర్ రూమ్,కిచెన్,తదితర వాటిని పరిశీలించి స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,కూరగాయలు కోడిగుడ్లు,వంట నూనె,పప్పు దినుసులు,హాజరు రిజిస్టర్ను విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి,మెనూ ప్రకారం క్వాలిటీ మెంటెన్ చేయాలనీ భోజనం వండడానికి ముందే ప్రతి రోజు సరుకుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని,ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనిన ఆదేశించారు.పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని విద్యార్థులు భోజనం చేసిన తరువాత ప్లేట్స్,చేతులు శుభ్రం చేసుకోవడానికి సబ్బు,తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సరుకులు పాడవకుండా తగు జాగ్రత్తలు పాటించి భద్రపరచాలని,ఆహర పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధతో చూపాలని తెలిపారు.అనంతరం రిజిష్టర్ లను పరిశీలించి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు.వారితో పాటు పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విపుల్‌గౌడ్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా విపుల్‌గడ్ ఎన్నికయ్యారు. గత మూడు నెలల క్రితం నిర్వహించిన ఎన్నికలలో విపుల్‌గౌడ్‌తో పాటు మరో నలుగురు అధ్యక్ష పదవికి పోటీలు నిలువగా ఈ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు బుధవారం చేపట్టగా అధికారికంగా జిల్లా అధ్యక్షునిగా విపుల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఇర్ఫాన్, రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఏశాల (తూంపల్లి) మహేందర్, ధర్పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా రిక్క దివాకర్, సిరికొండ మండల అధ్యక్షునిగా ప్రవీన్ ఎన్నికయ్యారు. కాగా రూరల్‌లో ఏశాల మహేందర్‌తో 9 మంది పోటీలో నిలువగా 5560 ఓట్లతో గెలుపొందటం విశేషం.

# మోకాళ్ళ పై నిలబడి మధ్యాహ్న భోజన కార్మికులు రిలే నిరాహార దీక్షలు..





**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిలబడి రిలే నిరాహార దీక్షలు చేసారు.మూడు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అధికారులకు కనవిప్పు కలగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజనం ఏఐటీయూసీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూక్య రమేష్ మాట్లాడుతూ వంట కార్మికులకు జనవరి నుండి కోడిగుడ్ల బిల్లులు ఇంకా చెల్లించలేదని 2000 వేతనము జూన్ నుండి ఇవ్వాలని చెప్పేసి అదే రకంగా ప్రతి పాఠశాలలో వంట షెడ్లు వంట పాత్రలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.వంట పాత్రలకు బడ్జెట్ వచ్చి నెలలు గడుస్తున్న టెండరింగ్ అయింది.అంటూ అధికారులు చెబుతున్నాడు తప్ప ఇప్పటివరకు ఒక్క పాఠశాలకు కూడా వంట పాత్రలు అందలేదు ఒక్కో విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం కోడి గుడ్డుకు ఐదు రూపాయలు చెల్లిస్తున్నది బహిరంగ మార్కెట్లో ఏడు రూపాయలకు కోడి గుడ్డు దొరుకుతున్నది నాణ్యమైన భోజనం పెట్టమంటున్నారు.మేము పెట్టడానికి సిద్ధంగా కానీ పురగుల బియ్యం పంపించి.సకాలంలో కోడిగుడ్లు బిల్లు ఇవ్వకపోవడంతో వేతనాలు ఇవ్వకపోవడంతో మేము కోడి గుడ్లు పెట్టలేకపోవుచున్నాము.ఈ గ్యాస్ సిలిండర్ కోడి గుడ్లు ప్రభుత్వమే సరపర చేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా నెలసరి వేతనం రూపాయలు 10000 ఇవ్వాలని వంట కార్మికులను పాఠశాలలలో ఉపాధ్యాయులు మనుషులుగా చూడాలని తక్షణమే కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.యూనిఫామ్ కూడా ఇవ్వాలి పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఒక వంట కార్మికురాలను నియమించాలి.ఇప్పటివరకు రాగి జావా బిల్లులు కోడిగుడ్ల బిల్లులు వేతనాలు రాకపోవడంతో పది నెలలు వేచి చేసి ఈరోజు ఆర్డీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షకు దిగడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పై డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం పరిష్కారం అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్ష కంటిన్యూ చేస్తామని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు,మొనవ్వ రజిత ,భాగ్య చిట్యాల లక్ష్మి,హంస మానస, ఉమా ,ప్రమీల అన్ని మండల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేపట్టాలి

**ప్రజాపక్షం /సిర్పూర్ టి :** ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేగవంతంగా ధాన్యం తూకం నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. బుధవారం మండలంలోని లోనవెల్లి, దుబ్బాగూడలో ఉన్న కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని, దళారులకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులు లబ్ధి పొందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది దుర్గయ్య, ఆర్ఐలు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కె ఎఫ్ బీర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మద్యం ప్రియుల ప్రాణాలకు హానీ కలిగించేలా కింగ్‌ఫిషర్ బీర్ యాజమాన్యం ఫంగస్ వచ్చిన బీర్లను సరఫరా చేస్తుందని తక్షణమే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ కు చెందిన వ్యక్తి మాట్లాడిన వీడియో మల్లాపూర్ మండల వ్యాప్తంగా సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. పని నిమిత్తం వచ్చి గోదావరి నది తీరాన ఉన్న మొగిలిపేట గ్రామంలో ఖానాపూర్ కు చెందిన వ్యక్తి రెండు బీర్లను  కొనుగోలు చేయగా అందులో పూర్తిగా చివర భాగంలో ఫంగస్ రావడంతో గుర్తించి, యాజమాన్యానికి పిర్యాదు చేస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని సంబంధిత ఎక్సైజ్ అధికారులు విచారణ చేపట్టి కింగ్‌ఫిషర్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని, లేని యెడల వినియోగదారుల ఫోరం ను ఆశ్రయిస్తానని మాట్లాడిన వీడియో మండల వ్యాప్తంగా సోషల్‌మీడియాలో హల్చల్ చేస్తుంది. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూడాలి.

# ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలి

కే.రాజన్న జిల్లా కార్యదర్శి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,ప్రజాపందా,




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేయాలని,సిపిఐ  ఎంఎల్  మాస్‌లైన్,ప్రజాపందా,రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు,నిర్మల్ జిల్లా కేంద్రంలో గల బస్సు డిపో ముందు ధర్నా చేసి డిఎంకి వినతి పత్రము ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న,ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య,మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్మల్ బస్ డిపో ముందు బుధవారం రోజున ధర్నా చేసి,డిఎం కి వినతి పత్రము ఇవ్వడం అయినది.ఈ సందర్భంగా ,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎక్కువ ప్రయాణాలు రాకపోకలు కొనసాగిస్తున్నారని దీనివల్ల ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో బస్సుల కొరత ఏర్పడడంతో ఉన్న బస్సుల్లో కిక్కిరిసిపోయిన జనంతో తల్లడిల్లి,ఊపిరి ఆడక సొమ్మసిల్లి పోతున్నారని,వృద్ధులు,వికాలాంగులు,చంటిపిల్ల తల్లులు,పురుషులు బస్సుల్లో ఎక్కువ రద్దీ ఉండడంతో సీట్లు దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,కొన్ని సందర్భంలో సీట్ల కోసం కొట్టుకునే పరిస్థితి ఉందని చివరికి ఆర్టీసీ ఉద్యోగులపై కూడా అసభ్యకరమైన మాటలు,దాడులు కూడా జరుగుతున్నాయని దీనిని ఆరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు.మహాలక్ష్మి పథకం కు ముందు రోజుకు సగటున 45 లక్షలు ప్రయాణికులు ప్రయాణం చేస్తే ఇప్పుడు నగటున 55 లక్షల మంది ప్రయాణాలు కొనసాగిస్తున్నారని వీటికి సరిపడా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,బస్సులు కూడా ఆపడం లేదని అన్నారు.బస్సులు లేకపోవడంతో ఉన్న బస్సులో ప్రయాణీకులు,170 మంది ఏకడంతో బస్సుటైర్ సైతం ఉడిపోయాయని ప్రమాదలు జరుగుతున్నాయని నివారించడంతో ప్రభుత్వ పూర్తిగా విఫలం అయింది .రాష్ట్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని బస్సులతో పాటు కొత్త ఉద్యోగాలు కూడా కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగుల మీద పని భారం,పడుతుంది ఎక్కువ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఉన్న బస్సుల్లో కూడా కెపాసిటీ,పరిమితికి మించి ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఊపి రాడని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు.వెంటనే కొత్త బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులను ఆదుకోవాలని ఆర్టీసీలో కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదరిశ ఏ.లక్ష్మి జిల్లా నాయకులు ఎస్.లక్ష్మి.సిపిఐ ఎంఎల మాస్ లైన్ ఎం.బక్కన్న, ఎస్.గంగన్న,జిల్లా  కమిటీ  నాయకులు  కమల, విజయ,నర్సయ్య,కవిత,దుర్గ గంగామణి, లక్ష్మి,క వి త,విజయ,వసంత,పాల్గొన్నారు.

# ట్రినిటీలో "సెంటర్ ఆఫ్ ఎక్స్యాలెన్స్ ఆన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్" ల్యాబ్ ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** బొమ్మకల్‌లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో "సెంటర్ ఆఫ్ ఎక్స్యాలెన్స్ ఆన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్" ల్యాబ్‌ను టాస్క్ సీఈవో శ్రీకాంత్ సింహ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం టాస్క్, ఏడునట్ ఫౌండేషన్ స్పాన్సర్‌షిప్‌తో విద్యార్థులకు ఉత్తమ నైపుణ్యాల సాధన కోసం కోర్సులు అందించేందుకు ఉద్దేశించబడిందన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, ఏడునట్ ప్రతినిధి ఆఫ్సార్ పాషా, ప్రదీప్‌రెడ్డి, గంగా ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర సింగ్, టిపివో డాక్టర్ ప్రవీణ్, ఏవో డి.రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ల్యాబ్ ప్రారంభం విద్యార్థులకు కొత్తగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలపై అవగాహన పెంచి వారి సామర్థ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించనుందన్నారు.

# ఇడిఎస్ ఎపిఒకు స్థాన చలనం ఎప్పుడో..

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మల్లాపూర్ మహాత్మాగాంధీ ఉపాధి హామీ శాఖలో ఏళ్ల తరబడి పని చేస్తూ స్థాన చలనం లేకుండా ఏపివో, సిబ్బంది ఇక్కడే విధులు చేపడుతూ పాతుకుపోయారు. సదరు ఏపివో ఏడు సంవత్సరాలకు పైగా స్థాన చలనం లేకుండా ఇక్కడే పని చేస్తుండడం అతనిపై గతంలో జిల్లా స్థాయి అధికారులను తప్పుదోవ పట్టించేలా నర్సరీని ఏర్పాటు చేయకుండానే కూలీలకు డబ్బులు ఖాతాలో జమ చేసి లేని నర్సరీని ఉన్నట్లుగా అధికారులకు చూపించినట్లు, తదనంతరం సామాజిక తనిఖీల్లో అతనిపై ఎన్నో ఆరోపణలు వచ్చినప్పటికి బదిలీ వేటు వేయకపోవడం ఎన్నో అనుమానాలకు తావిస్తుంది. ప్రజా సమస్యలపై మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసే చాలా సర్వ సభ్య సమావేశాల్లో ఏపివో పనితీరు సరిగా లేదని ప్రజా ప్రతినిధులు గతంలో ఉన్న ఎమ్మెల్యేకు పిర్యాదు చేయగా, పనితీరు మార్చుకోవాలని హెచ్చరించి ఉన్నత స్థాయి అధికారులకు నివేదించిన చర్యలు తీసుకోవడంలో జాప్యం చేశారు. ఇలా మండలంలో ఏడు సంవత్సరాలకు పైగా ఒకేచోట విధులు నిర్వహిస్తున్న ఏపివోకు అసలు స్థాన చలనమే లేనట్లుగా అధికారులు వత్తాసు పలకడం అసలు ఈజిఎస్ లో ఏం జరుగుతుందనే ఆరోపణలకు ఆజ్యం పోస్తున్నాయి. ఒకే మండలంలో సంవత్సరాలుగా పని చేస్తున్న అధికారులను తక్షణమే బదిలీలు చేయాలని ఉపాధి హామీ కూలీలు బహిరంగానే కోరుతున్నారు.

# హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్:** బంగ్లాదేశ్ లోని హిందువుల, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని హిందూ వాహిని, హిందూ ఐక్యవేదిక నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో బంగ్లాదేశ్‌లో  హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని ఇస్లాంలు హిందూ మహిళల పై దాడులు, హత్యలు, దోపిడీలు, దహనాలు అమానవీయ దౌర్జన్యాలు అత్యంత ఆందోళనకరమని ఆందోళన వ్యక్తం చేశారు.  దీనిని హిందూ వాహిని తీవ్రంగా ఖండిస్తుందన్నారు .  ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే దాడులను అరికట్టేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో  హిందూ ఐక్యవేదిక నాయకులు అరిగేలా నాగేశ్వరరావు, మల్లికార్జున్, కోటేశ్వరరావు, హరిప్రియ, కాంద్రే విశాల్  రేగుంట కేశవరావు ఆంజనేయులు ఉన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచిత పంపిణీ



**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పిజి కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న ధనపురి సాగర్ తయారు చేసిన డిగ్రీ 1వ సెమిస్టర్ నోట్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 1వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఈ నోట్స్ ఉపయోగపడుతుందని, సులభంగా అర్దం చేసుకుని పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందుటకు దోహదం చేస్తుందని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి మొదటి సంవత్సరం పరీక్షలు మొదలవుతున్న నేపథ్యంలో ఈ నోట్స్‌ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సంధర్భంగా అధ్యాపకుడిని కళాశాల కరెస్పాండెంట్ వి.ఆగంరావు, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ఏఓబి శ్రావణ్ కుమార్‌లు అభినందించారు. ఎండి అలీఖాన్, పిసి సౌజన్య తదితరులున్నారు.

# యూత్ కాంగ్రెసు అధ్యక్షుడిగా బీరం రాజేష్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హోరా హోరీ పోటీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులతో బరిలో దిగిన అభ్యర్థులలో జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్,జగిత్యాల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ యూత్ అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి లు ఘన విజయం సాధించారు. వీరితో పాటుగా జిల్లా వ్యాప్తంగా  యూత్ కమిటీల్లో ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలుగా గెలుపొందారు.జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జగిత్యాలకు చెందిన బీరం రాజేష్  గెలుపొందారు.జగిత్యాల పట్టణానికి చెందిన యువ నాయకులు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులుగా తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికలు జరుగగా నేడు ప్రకటించిన ఫలితాల్లో పెద్ద మెజారిటీతో విజయం సాధించారు.ఈ ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరుగగా రాష్ట్రం నుండి జిల్లా, పట్టణ, మండల ,అసెంబ్లీ నియోజకవర్గాల వరకు అన్ని పదవులకు ప్యానల్ ఏర్పాటు చేసుకుని ఆన్లైన్ ఓటింగ్ నిర్వహించారు.ఫలితాలు  ఎప్పుడెప్పుడా అనినాయకులు ఎదిరి చూస్తుండగా ఎట్టకేలకు బుధవారం యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలు వెలువడగానే జగిత్యాలలోని ఇందిరభవన్ కు పెద్ద ఎత్తున కాంగ్రెసు పార్టీ శ్రేణులు చేరుకుని గెలుపొందిన నాయకులను అభినందించి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.విజేతలను  కాంగ్రెసు నాయకులు దేవేందర్ రెడ్డి, తాటిపర్తి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ రెడ్డి, చంద్రకృష్ణారెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చిట్ల అంజన్న, రఘువీర్ గౌడ్, గుండా మధు, మదూకర్ రెడ్డి, పుప్పాల అశోక్, గాజుల రాజేందర్, నక్క జీవన్,రేపల్లె హరికృష్ణ, తోట నరేష్  అభినందించారు.